తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
01 ఫిబ్రవరి 2026
పేజీలు : 8
Follow :

# మున్సిపల్ సెగ ?



## చైర్మన్ పీఠం.. ఆ నలుగురిలో ఎవరికో?



**బిచ్కుంద జనవరి (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మున్సిపాలిటీలో ఎన్నికల నగారా మోగినా నాటి నుండి రాజకీయ వాతావరణం వేడెక్కింది. అయితే ప్రజలు మాత్రం అభివృద్ధి చేసే వారికే పట్టం కడుదామని గుసగుసలాడుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున వార్డ్ 1గోనె హన్మవ్వ గంగరాం, వార్డ్ 2 బాబల్గాం చిన్న మారుతి గోపన్ పల్లి, వార్డ్ 3 దర్పల్ కార్తిక సంతోశ్, వార్డ్ 4 బుర్రెవార్ సునిత సాయిరాం ముదిరాజ్, వార్డ్ 5 వందన హన్మంత్ కందర్పల్లి, వార్డ్ 6 నౌషా నాయక్, వార్డ్ 7 మొహమ్మద్ ముజాహిద్, వార్డ్ 8 షేక్ గులాం సంధాని, వార్డ్ 9 దర్పల్ గంగాధర్, వార్డ్ 10 మఠం మానస, వార్డ్ 11 భాగ్య లక్ష్మి ప్రేం సేట్, వార్డ్ 12 సీమా రమేశ్ షెట్కార్ అభ్యర్థులు ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున 1 గైని యాదవ్, 2 కొట్టె రాములు, 3 నాల్బర్ శిరీష, 4 బొమ్మల అనిత, 5 గంగాధర్, 6 హరిలాల్ పవార్, 8 పిట్ల సాయి కుమార్, 9 చింతల శ్రీనివాస్, 10 పోకల్ మౌనిక, 11 చంద్రకళా రాజు, 12 రూప పవన్ అభ్యర్థులు పోటీలో కలరు. కాగా బీఆర్ఎస్ 7 వ వార్డ్ కౌన్సిలర్ గా షేక్ గులాం అహ్మద్ ను మాజీ ఎమ్మెల్యే కొందరి మాటలు విని చివరి నిమిషంలో నమ్మించి మోసగించారు. కాంగ్రెస్ పార్టీలో సైతం అనేక రోజుల నుండి కష్టపడ్డ తమకు ఇవ్వకుండా 7 వ వార్డ్ అభ్యర్థి గత కొన్ని రోజుల క్రితం బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంటనే పోటీలో ఉంచడం స్థానిక కాంగ్రెస్ పార్టీ మైనారిటీలకు మింగుడు పడడం లేదు. పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా చైర్మన్ పీఠము కాంగ్రెస్ పార్టీకే అవకాశాలు మెరుగ్గా కనిపిస్తున్నాయి. ఆ నలుగురిలో మఠం మానస, సీమ రమేష్ షెట్కార్, దర్పల్ కార్తికా సంతోష్, దర్పల్ గంగాధర్ లు ఉన్నారు. ఈ నలుగురిలో మఠం పీఠం ఎవరికి ఈ నెల 13 వరకు వేచి చుడాల్సిందే.

# కౌశిక్ రెడ్డి చిల్లర వేషాలు మానుకో..!

❍ సోషల్ మీడియాలో హైప్ కోసం ఎంతకైనా తెగిస్తావా? ❍ చస్తా అని భార్యాబిడ్డలతో ఏడిస్తే ఓటేసిన పాపానికి హుజూరాబాద్ ప్రజలకు ఇంత నరకం చూపెట్టాలా? ❍ బాధ్యత గల పదవిలో ఉండి వీణవంక ను తగలబెడుతావా? ❍ ఈ ఘటనపై కేటీఆర్, హరీష్ రావు సమాధానం చెప్పాలి ❍ నీ వల్ల హుజూరాబాద్ పరువు మొత్తం పోతుంది ❍ వ్యక్తిగత ఇమేజ్ కోసం కాంగ్రెస్ పార్టీపై నిందలు మోపితే చూస్తూ ఊరుకోం ❍ బేషరతుగా మైనారిటీ సోదరులకు క్షమాపణ చెప్పాలి ❍ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం ❍ ఆశీర్వదించండి, అభివృద్ధి చేసి చూపిస్తాం ❍ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్

**హుజూరాబాద్, జనవరి 31 (జనంసాక్షి) :**
వ్యక్తిగత ఇమేజ్ కోసం, అత్యుత్సాహంతో తప్పు చేయడం ఆపై క్షమాపణ కోరడం కౌశిక్ రెడ్డికి అలవాటు అయ్యిందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత శుక్రవారం కౌశిక్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా ఒక అబద్ధపు ప్రచారాన్ని విడుదల చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనను ఇబ్బందిపెడుతున్నారని కట్టు కథలు అల్లుతున్నాడని ముఖ్యమంత్రి, మంత్రులపై,కాంగ్రెస్ పార్టీపై నిందలు వేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కోర్టు ఆదేశాలు అమలులో ఉండగా కావాలని కౌశిక్ రెడ్డి బిల్డప్ ఇచ్చి ర్యాలీగా బయలుదేరాడనీ,కౌశిక్ రెడ్డి ఓవర్ యాక్షన్ చేస్తే చట్టం తన పని తను చేసుకుంటుందని, దీంట్లో ఎవరికి మద్దతు పలకలేదని, అంతగా దర్శనానికి వెళ్ళాలి అనుకుంటే పక్కనే ఉన్న సారలమ్మ దర్శనం చేసుకోవాలి, లేదంటే సమ్మక్క సారలమ్మ వచ్చిన తేదీ నిన్న శుక్రవారం దర్శనం చేసుకోవాలి కానీ కోట్లాది మంది కొలిచే జాతరలో ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయడం ఏంటని,జాతరలో కూడా తన రాజకీయ దురుద్దేశాన్ని చూపెట్టాడని



మండిపడ్డారు. ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తామంటే కుదరదని ఇది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదని కాంగ్రెస్ ప్రభుత్వం అనీ కౌశిక్ రెడ్డి ఇది గుర్తు పెట్టుకోవాలని, గడిచిన రెండేళ్లలో కాంట్రవర్సీలు తప్ప హుజురాబాద్ నియోజకవర్గానికి చేసింది ఏం లేదని అన్నారు.

**హరీష్ రావు,కేటీఆర్ కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి..**

బాధ్యత గల పదవిలో ఉండి ప్రజలకు సేవ చేయాల్సింది పోయి ప్రైవేట్ వ్యక్తుల ఆధ్వర్యంలో నిర్వహించే జాతరలో తన పెత్తనం నడవకపోతే వీణవంక మండలాన్ని తగలబెడుతాం అంటూ కౌశిక్ రెడ్డి మాట్లాడడం పట్ల కేటీఆర్,హరీష్ రావు సమాధానం చెప్పాలని ఇలాంటి ఎమ్మెల్యేను పక్కన పెట్టుకొని మీరు మీ నియోజకవర్గంలో కూడా ఇలాంటి రాజకీయ దూషణలు చేస్తున్నారా అని ప్రశ్నించారు ప్రణవ్. ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడే కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు.

**పోలీసులపై ఆ భాష ఏంది కౌశిక్? సిపి గురించి మాట్లాడే మాటలేనా అవి?**

ప్రజలకు రక్షణ కల్పించే పోలీస్ వ్యవస్థను బట్టుకొని కౌశిక్ రెడ్డి నోటికి వచ్చినట్టు మాట్లాడడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు ప్రణవ్. కరీంనగర్ కమిషనర్, ఎసిపి గా ఉన్న అధికారిని పట్టుకొని మత విదేశాలు రెచ్చగొట్టేలాగా వ్యాఖ్యలు చేయడం,విధులకు భంగం కలిగించడం సిగ్గుచేటని,ఉద్దేశ్య పూర్వకంగా మిగతా 7లో



## సుల్తానాబాద్ వేదికగా సీఎం కప్ క్రీడా పోటీలు

**సుల్తానాబాద్,జనవరి 31(జనంసాక్షి) :**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు ఫిబ్రవరి 2, 3 తేదీలలో సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మున్సిపాలిటీ, మండల స్థాయిలో నిర్వహించనున్నట్లు ఎంఈఓ రాజయ్య తెలిపారు. వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు జరుగుతాయని, 2న బాలికలకు, 3న బాలురకు నిర్వహిస్తామని చెప్పారు. క్రీడాకారులు ఆధార్ కార్డు, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కాపీతో హాజరుకావాలని సూచించారు. వివరాల కోసం ఎస్‌జీఎఫ్ కార్యదర్శి తాండ్ర ప్రణయ్ (09618336976), పీడీ లు వెంకటేష్ (09959779827), శ్రీవాణి, సత్యనారాయణ 9396540067 లను సంప్రదించాలని కోరారు.

## కారం వనజ కు డాక్టరేట్



**సదా శివనగర్ జనవరి 31 (జనంసాక్షి)**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి నందు జువాలజి అధ్యాపకురాలుగా పనిచేస్తున్న కారం వనజ కు ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. ప్రొఫెసర్ ఎం. మాధవి గారి పర్యవేక్షణలో డైవర్సిటీ, డిస్ట్రిబ్యూషన్ స్టేటస్ అండ్ ఎకాలజీ ఆఫ్ బటర్ ఫ్లైస్ ఆఫ్ నిజామాబాద్ డిస్ట్రిక్ట్, తెలంగాణ స్టేట్ ఇన్ ఇండియా అనే అంశం పై పరిశోధన చేసి, పరిశోధన గ్రంథాన్ని సమర్పించినందుకు గాను, డిపార్ట్మెంట్ ఆఫ్ జువాలజీ, ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపల్ ఎస్.కృష్ణవేణి తో పాటు అధ్యాపక, అధ్యాపకేతర బృందం అభినందించారు.

## సమ్మక్క సారక్క జాతరలో పాల్గొన్న సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి



**ముస్తాబాద్ జనవరి 31 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలో సమ్మక్క సారక్క జాతర మహోత్సవంలో పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొన్న సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలు సుఖశాంతులతో ఉండాలి పాడిపంట వ్యవసాయ రంగంలో విద్యలో విద్యార్థులు మంచి మార్కులు సాధించి మండలానికి మంచి పేరు తేవాలని సమ్మక-సారలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మొర్రాయి పల్లె ఉప సర్పంచ్ పల్లె ఆనంద్, ముస్తాబాద్ మాజీ బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరి భరత్,పల్లె రంజిత్, ఆగం రెడ్డి,మాజీ సర్పంచ్ పుల్లూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన మినీ సమ్మక్క- సారలమ్మ జాతర

### వెళ్లి రండి సమ్మక్క సారలమ్మ చల్లగా చూడండి

### జనం నుంచి వనానికి తరలుతున్న సమ్మక్క- సారలమ్మ



**గోదావరిఖని, జనంసాక్షి :**మూడు రోజుల నుండి గోదావరి నది ఒడ్డున మినీ మేడారం జాతర ను తలపించి మేడారంగా పిలవబడుతూ గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర మూడు రోజుల నుండి కిటకిటిలాడి శనివారం భక్తులు ముక్కులను అప్పు చెపుతూ వెళ్లి రండి అమ్మ అంటూ భక్తులు మొక్కులు అప్పచెప్పు తున్నారుఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఈవో కాంతారెడ్డి, పూజా కమిటీ మోక్క రాజయ్య, ముదారి రామచందర్, మురారి నగేష్, గుండబోయిన వెంకన్న, గుండబోయిన భూమయ్య, సమ్మక్క సారలమ్మ పి ఆర్ ఓ పారుపల్లి రాజ్ లింగం,అధిక సంఖ్యలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్మూర్‌లో ముగిసిన నామినేషన్ల పర్వం

### మున్సిపల్ ఎన్నికల్లో దాఖలైన 179 నామినేషన్లు

### భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీస్ అధికారులు



**ఆర్మూర్, జనవరి 30 (జనంసాక్షి):**ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ బాలికల జూని యర్ కళాశాలలో శుక్రవారం నామినేషన్ల పర్వం ప్రశాంతంగా ముగిసింది.చివరి రోజు కావడంతో అభ్యర్థులు పెద్ద ఎత్తున ర్యాలీలతో తరలివచ్చి నామినేషన్ ప్రక్రియలో పాల్గొన్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు తరలివచ్చిన అభ్యర్థులందరికీ నామినేషన్లు పూర్తి చేశారు.శుక్రవారం అన్ని పార్టీల నుంచి పెద్ద సంఖ్యలో 179 నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం కాంగ్రెస్ 67,బిజెపి 44,బిఆర్ఎస్ 42, బీఎస్పీ 4,ఎంఐఎం 4,ఆమ్ ఆద్మీ పార్టీ 4,ఎంబిటి 1,జనసేన 2,ఇండిపెండెంట్ 8నామినేషన్లు దాఖలు చేశారు.సీఐ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టంగా చర్యలు తీసుకున్నారు.ఒకరిద్దరు పైగా సమయం మించి నామినేషన్ దాఖలు చేయడంలో జాప్యం జరగడంతో వారు వెనుదిరిగారు.ఎలక్షన్ పరిశీలకులు, సబ్ కలెక్టర్ అబిజ్ఞాన్ మాల్యాతో కలిసి నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంతో నామినేషన్ల పరిశీలన షురూ కానుంది.

## సాందీపనిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 31 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సాందీపని డిగ్రీ కళాశాలలో శనివారం దేశ్ పాండే ఫౌండేషన్ కాకతీయ సాండ్ బాక్స్ వారి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన అమెరికాకు చెందిన ఎన్నారై ఎన్.సి. మూర్తి స్కిల్ ప్లస్ కోర్సు ముగించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసి విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు.కళాశాల సీ.ఈ.వో.ఆర్. హరిస్మరణ్రెడ్డి మాట్లాడుతూ జీవితంలో విజయం సాధించడానికి విద్యతోపాటు నేర్చుకున్న నైపుణ్యాలు తోడ్పడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరో అతిధి అమెరికన్ డాక్టర్ జీవన మూర్తి, కళాశాల ప్రిన్సిపల్ సాయిబాబు, దేశ్పాండే ఫౌండేషన్ జిల్లా ప్రెసిడెంట్ శేఖర్, సీనియర్ మేనేజర్ సాహితి, ట్రైనర్ శ్రీకాంత్, డాక్టర్ గణేష్, తల్లిదండ్రులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.


## శాంతిభద్రతల పరిరక్షణలో అలుపెరగని సేవలు పోలీసు అధికారులకు ఘన వీడ్కోలు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 31 (జనం సాక్షి)**అంకితభావానికి నిదర్శనం 40 ఏళ్ల పోలీస్ సేవకు సగౌరవ వందనం.రిటైర్మెంట్ తర్వాత ఆరోగ్యమే మహాభాగ్యం: పదవీ విరమణ పొందిన అధికారులకు కామారెడ్డి జిల్లా పోలీసు శాఖ సన్మానం.పోలీసు వ్యవస్థలో సుదీర్ఘ ప్రస్థానం ముగ్గురు అధికారుల పదవీ విరమణ వేడుక.కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులకు ఘన వీడ్కోలు సభ నిర్వహించారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. నరసింహ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సుదీర్ఘ కాలం పాటు శాఖకు విశిష్ట సేవలు అందించిన ప్రభాకర్ రెడ్డి ఏఎస్ఐ, మాచారెడ్డి కలదర్ రాజు ఏఎస్ఐ, రామారెడ్డి, మరియు దాసరథ్ ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గార్లను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ. సుమారు 35 నుండి 40 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసి శనివారం పదవీ విరమణ పొందడం అభినందనీయమని కొనియాడారు. 1985, 1989 బ్యాచ్‌లకు చెందిన వీరు ఉమ్మడి జిల్లాలో కానిస్టేబుళ్లుగా చేరి, శాంతిభద్రతల పరిరక్షణలో తమ వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించారని గుర్తుచేశారు. ముఖ్యంగా దాసరథ్ 41 ఏళ్ల పాటు సుదీర్ఘ సేవలు అందించడం విశేషమని పేర్కొన్నారు.పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. ఆరోగ్యకరమైన అలవాట్లు, రోజువారీ వ్యాయామం ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని కాపాడుకోవాలని సూచించారు. పదవీ విరమణ పొందిన అధికారులకు అందవలసిన అన్ని ప్రభుత్వ ప్రయోజనాలు సకాలంలో అందేలా చూస్తామని, భవిష్యత్తులో పోలీసు శాఖ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ వేడుకలో ఆర్ఐలు, ఎస్ఐలు మరియు ఇతర సిబ్బంది పాల్గొని అధికారులకు వీడ్కోలు పలికారు.

## అందుబాటులోకి మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ యాప్

- జిల్లాలో ప్రయోగాత్మక అమలుకు శ్రీకారం
- మ్యానువల్ విధానానికి ఇకపై చెల్లుచీటీ
- కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి
- ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక కేటాయింపు




**నిజామాబాద్ బ్యూరో,జనంసాక్షి జనవరి 31** : ఇసుక అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్తగా ప్రవేశపెట్టిన మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ యాప్ విధానాన్ని నిజామాబాద్ జిల్లాలో అందుబాటులోకి తెచ్చామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శనివారం ఆమె సబ్ కలెక్టర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మైనింగ్, గ్రౌండ్ వాటర్ తదితర శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఈ నూతన విధానం అమలుకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. మ్యానువల్ విధానానికి స్వస్తి పలుకుతూ, ఇక నుండి పూర్తిగా ఆన్లైన్ విధానంలోనే ఇసుక బుకింగ్ చేసుకునేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు. ప్రయోగత్మకంగా నిజామాబాద్ జిల్లాలో ఈ విధానాన్ని ప్రవేశపెట్టినందున, పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యేలా అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. ఇసుక అవసరమైన వారందరూ ఆన్లైన్ బుకింగ్ యాప్ ను సద్వినియోగం చేసుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, రవాణా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. 'మన ఇసుక వాహనం' యాప్ ద్వారా ఆన్‌లైన్ లో ఇసుక బుకింగ్ విధానం వల్ల మధ్యవర్తుల ప్రమేయం లేకుండా వినియోగదారులకు మరింత పారదర్శకంగా, నేరుగా ఇసుక అందుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల కోసం లబ్దిదారులకు ఉచితంగా ఇసుకను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఇసుక లోడింగ్, విలేజ్ ఫండ్ కింద ఒక ఇసుక ట్రాక్టర్ లోడ్ కు కేవలం 612 రూపాయలను మాత్రమే ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇతర గృహ నిర్మాణదారులు, ప్రభుత్వ పనులకు అవసరమైన ఇసుక కోసం 1173 రూపాయలు చెల్లించాలన్నారు. ఆన్లైన్ లోనే యూ.పీ.ఐ పేమెంట్ చేయాలని సూచించారు. కోసం వినియోగదారులే ట్రాక్టర్ వాహనాన్ని సమకూర్చుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

స్మార్ట్ ఫోన్ కలిగి ఉన్న వినియోగదారులు ప్లేస్టోర్ నుండి మన ఇసుక వాహనం యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని నేరుగా ఇసుక బుకింగ్ చేసుకోవచ్చని సూచించారు. ఆ వివరాలు పంచాయతీ కార్యదర్శికి చేరుతాయని, ఆయన వాటిని పరిశీలించి తహసిల్దార్ కు ఫార్వార్డ్ చేస్తారని అన్నారు. ఇసుక పరిమాణంకు అనుగుణంగా యూపీఐ ద్వారా చెల్లింపు ప్రక్రియను పూర్తి చేసిన అనంతరం డిజిటల్ విధానంలో క్యూఆర్ కోడ్ ద్వారా అనుమతి మంజూరు చేస్తారని తెలిపారు. స్మార్ట్ ఫోన్లు లేని వారు గ్రామ పంచాయతీ కార్యదర్శులని సంప్రదించి వారి లాగిన్ ద్వారా ఇసుక బుకింగ్ చేసుకోవచ్చని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మ్యానువల్ రసీదులు, అనుమతులు ఇవ్వకూడదని అధికారులకు సూచించారు. ఇసుకను ట్రాక్టర్ ద్వారానే తీసుకెల్లెందుకు అనుమతించాలని, టిప్పర్లు, లారీలు వంటి వాహనాలకు అనుమతి లేదని అన్నారు. అదేవిధంగా ఇసుక రీచ్ లలో కూడా జే.సీ.బీలు, డోజర్లు వంటి యంత్రాలను వినియోగించకూడదని, కూలీల ద్వారానే ట్రాక్టర్ ట్రాలీలో నిర్ణీత పరిమాణం మేరకు ఇసుక లోడింగ్ చేయాలని సూచించారు.

మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ విధానం అమలు కోసం జిల్లాను ఎంపిక చేసినందున అధికారులు నిబద్ధతతో పనిచేసి నూటికి నూరు శాతం విజయవంతం అయ్యేలా చొరవ చూపాలన్నారు. తహశీల్దార్లు పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని, ఆర్డీవోలు కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, మైనింగ్ శాఖ ఏ.డీ జి.సంజయ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి మెగా క్యాంపు



**సదా శివనగర్ జనవరి 29 (జనం సాక్షి)** సదాశివనగర్ మండలం పద్మాజివాడి గ్రామంలో, గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచాలన్న లక్ష్యంతో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరంలో వైద్యులు హాజరై, ప్రజలకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్థులు అందరూ పాల్గొన్నారు. ఈ శిబిరం ద్వారా ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన పెరిగింది. అందరూ తమ ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుని, అవసరమైన సూచనలు పొందారు.

# సింగరేణి ఆర్జి.వన్ ఏరియాలో 87 శాతం బొగ్గు ఉత్పత్తి

## జనరల్ మేనేజర్ డి లలిత్ కుమార్

**గోదావరిఖని,జనంసాక్షి:** సింగరేణి రామగుండం ఏరియా-1 జియం డి.లలిత్ కుమార్ ఉత్పత్తి, ఉత్పాదకత..ఆర్.జి 1 ఏరియాకు సంబందించిన వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా జీఎం డి.లలిత్ కుమార్ మాట్లాడుతూ ఆర్.జి 1 ఏరియాలో జనవరి 2026 మాసంలో 390912 బొగ్గు ఉత్పత్తి లక్ష్యంకు గాను 232332 టన్నులతో 59% శాతం ఉత్పత్తి సాధించామని తెలిపారు. ఉద్యోగులు, అధికారులు కలిసి కట్టుగా రక్షణతో పని చేసి 59 శాతం ఉత్పత్తి సాదించమని తెలిపారు. అదే విధంగా తేది.30.01.2026 నాటికి ఈ సంవత్సరంకు గాను 3693312 టన్నుల ఉత్పత్తి లక్ష్యంకు గాను 3195303 టన్నులతో 87% శాతం ఉత్పత్తి సాధించామని తెలిపారు.తేది.03.01.2026 సింగరేణి రామగుండం ఏరియా - 1 ఆధ్వర్యంలో తిలక్ నగర్ లో ఉన్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ఎం.ఎస్.ఎం.ఇ సౌజన్యంలో ? సింగరేణి సంస్థ అర్జీ.1 ఏరియా ఆధ్వర్యంలో యువతీ యువకులకు "ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ 30మంది మరియు కంప్యుటర్ గ్రాఫిక్స్ డిజైనింగ్" 30మందికి 45రోజుల పాటు వృత్తి శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణ పూర్తి చేసుకున్నఅభ్యర్థులకు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది.తేది. 03.01.2026 ఖీఉ-1 ప్రాంతంలోని ాఅఖలు/ డిపార్ట్మెంట్లలో ఉపయోగించడానికి యూనిట్ రేటు విధానంలో అద్దె ప్రాతిపదికన వాహనాలను నడపడానికి ఆర్.జి 1 జి.యం కార్యాలయ సమావేశ హాల్ నందు 8 వాహనలకు కాంట్రాక్ట్ ఇవ్వడానికి 08 మంది బిడ్డర్లను మరియు 16 మంది స్టాండ్ బై బిడ్డర్లను ఎంపిక చేయడం జరిగింది.తేది.06.01.2026 వర్క్ ఫీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి కంపెనీ స్థాయి హాకి క్రీడా పోటీలను జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానం నందు ప్రారంభించబడినవి. ఇట్టి హాకి క్రీడా పోటీలలో పాల్గొని విజేతలైన వారిని కోల్ ఇండియాకు పంపడం జరుగుతుంది. తేది.07.01. 2026 ఆర్.జి 1 ఏరియా ఆధ్వర్యం లో సింగిరెడ్డి పల్లి గ్రామములో ఉచిత మెడికల్ క్యాంప్ ఆర్.జి 1 ఏరియా పరిదిలోని ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఉచిత మెడికల్ క్యాంప్ ను నిర్వహించటం జరిగినది. తేది.09.01.2026 ఈరోజు ఆర్.జి 1 ఏరియా లో డైరెక్టర్ (ఈ అండ్ ఎం ) యం. తిరుమల రావు పర్యటన రామగుండం ఏరియా. 1 వర్క్ షాప్ లో ఈ రోజున 09.01.2026 ఉదయం 10:00 గం. లకు డైరెక్టర్ (ఈ అండ్ ఎం ) యం. తిరుమల రావు గారు సందర్శించారు. ఉద్యోగులను ఉద్దేశించి పని చేయు స్థలాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బొగ్గు ఉత్పత్తి లో తమ వంతు భాగస్వామ్యం, భద్రత, ఉద్యోగుల సంక్షేమం గురించి వివరించారు. తేది.10.01.2026 సింగరేణి సేవా అధ్యక్షురాలు ఎల్.మాలతీ సూర్యనారాయణ డైరెక్టర్ ఆపరేషన్స్ సతిమణి సింగరేణి సేవా భవన్, సేల్స్ కౌంటర్ షాపులను ప్రారంభించడం జరిగినది. తేది.12.01.2026 పర్చేజ్ డిపార్ట్మెంట్ అద్వర్యంలో అద్దె ప్రాతిపదికన వాహనాలను నడపడానికి యూనిట్ రేటు విధానం క్రింద సివిల్ డిపార్ట్మెంట్ లో ఉపయోగించడానికి 5 సంవత్సరాల కాలానికి 10 టన్స్ సామర్థ్యం గల నాన్-టిప్పర్ 1 లారీ కొరకు మరియు ఓపన్ కాస్ట్ మరియు గనులు మరియు డిపార్ట్ మెంట్ ల కొరకు 5 లారీలను ఆలాగే మ్యాన్ పవర్ (అన్ స్కిల్డ్) రోజుకు ద్వారా డ్రా తీయడం జరిగినది. తేది..1301.2026 రామగుండం ఏరియా.1 జనరల్ మేనేజర్ కార్యాలయం నందు సిఎంపిఎఫ్ అధ్వర్యంలో 5వ "ప్రయాస్" సమావేశం నిర్వహించడం జరిగింది. ఉద్యోగుల యొక్క సిఎంపిఎఫ్ లో తక్షణ పరిష్కారానికి సంబంధించి చురుకైన చర్యలు తీసుకోవడం ద్వారా జీరో పెండెన్సీ" సాధించడం ముఖ్య లక్ష్యంగా ఈ సమావేశము నిర్వహించటం జరిగింది. తేది..1301.2026 ఈరోజు సాయంత్రం ఇల్లందు క్లబ్ నందు జరుగనున్న గనుల రక్షణకు సంబంధించిన సేఫ్టీ కల్చర్ మీదా అవగాహనా సమీక్ష కార్యక్రమం మీదా మైన్స్ సేఫ్టీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ టి. ఆర్ కన్నన్, సౌత్ సెంట్రల్ జోన్, శ్రీ అశోక్ కుమార్ ఆటూ సౌత్ సెంట్రల్ జోన్, శ్రీ ఎన్ నాగేశ్వరరావు ఆటూ ఊజఆ ఖీవణతినీని ఔనీ2 , శ్రీ రాజ్ కుమార్ ఆటూ ఇఒఇ, శ్రీ దిలీప్ కుమార్ డిడిఎనీస్ మెకానికల్ , శ్రీ కే ప్రేమ్ కుమార్ ఆఎ ఆటూ ఊజఆ ఖీఇఉమోఔ ఔా.2 , శ్రీ అనికేత్ సింగ్ ఆఆటూ మెకానికల్ గార్లు ఇల్లందు గెస్ట్ హౌస్ కు రావడం జరిగినది.తేది.16.01.2026 ఈరోజు ఆర్జీ.1 జియం లలిత్ కుమార్ గారి అధ్యక్షతన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రక్కన మెడికల్ కాలేజికి వెళ్ళు దారిలో ఉన్న సింగరేణికి సంబంధించిన 4.50 ఎకరాల ఖాలి స్థలంలో 86 లక్షల రూ.లతో నూతనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్క్ నిర్మాణ పనుల కొరకు రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథులుగా హాజరై కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ కార్యక్రమం మరియు ఇక్కడ ఉన్న ఖాళి స్థలంలో మట్టి నింపే కార్యక్రమం పార్క్ కొరకు ప్రహారి గోడ నిర్మాణానికి పనులు ప్రారంభించడం జరిగినది. 26.01.2026 న ఆర్జీ. 1 ఏరియా నందు భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జియం కార్యాలయం నందు మరియు జవహర్ లాల్ నెహ్రు స్టేడియం నందు ం జరిగినది. తేది.28.01.2026 రోజున ఆర్జి-1 ఏరియా సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ సింగరేణి సేవా సమితి సభ్యులందరిని తీసుకొని అమ్మవార్లను దర్శనం చేయించడం జరిగినది. ఈ సందర్భంగా సేవా సభ్యులందరితో కలిసి అమ్మవార్లకు చీర, సారె, గాజులు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి అమ్మవార్లను దర్శించుకొని ముడుపులు చెల్లించడము జరిగింది. ఆర్.జి-1 ఏరియాలో స్వంత ఇంటి నిర్మాణం (హెచ్ బి ఎల్ ఐ ఆర్ ఎస్) కొరకు రూ. 10 లక్షల రుణం తీసుకున్న 952 మంది ఉద్యోగులందరికి దాదాపు రూ.లు 3,34,85,849/- (మూడు కోట్ల ముప్పది నాలుగు లక్షల ఎనభై ఐదు లక్షల ఎనిమిది వందల నలభై తొమ్మిది రూపాయలు) వడ్డీని కంపనీ చెల్లించింది. సి.పి.ఆర్ యం.యస్ క్రింద మాజీ ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు ఆర్జీ.లోని అన్ని గనుల డిపార్ట్ ల నుండి ధరఖాస్తు చేసుకున్నవారికి 6329 అమలు చేసి ఇవ్వడం జరిగినది .ఆర్జీ.1 నందు పదవి విరమణ పొందిన ఉద్యోగులకు గ్రాడ్యుటి 10 మందికి, సియంపియఫ్ రిఫండ్ 11 మందికి, పెన్షన్ 10 గురికి, ఎఫ్ బి ఐ ఎస్ ఎస్ సి 50 మందికి సెటిల్ చేయడం జరిగినది. ఆర్.జి 1 ఏరియాలో 2016 నుండి ఇప్పటి వరకు ఉద్యోగులకు మెడికల్ ఇన్వాలిడేషన్ 1837 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించటం జరిగిందని. అదే విధంగా 150 మందికి 25 లక్షల చొప్పున లంసమ్ అమౌంట్ తీసుకోవటం జరిగిందని తెలిపారు, 14 మందికి ఎం.ఎం.సి ద్వారా నెలకు 39 వేల చొప్పున ఇవ్వటం జరిగింది. ఇప్పటి వరకు ఆర్.జి - 1 ఏరియాలో మొత్తం 1837 మందికి 2025 సంవత్సరం 130 మంది లబ్ది చేకూరటం జరిగినది. సమిష్టి కృషితో అందరం కలిసి కట్టుగా ఆర్.జి.1 ఏరియాకు నిర్థేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాదించుకోవాలని. ఈ సంవత్సరం కంపెని నిర్థేశించిన బొగ్గు ఉత్పత్తిని కలిసి కట్టుగా, రక్షణ తో ఉత్పత్తి చేసి కంపెని అభివృద్దిలో అందరం భాగాస్వాములము కావాలని జియం కోరారు.



# క్రమశిక్షణతో విధులు నిర్వహించిన నాగేశ్వర చారి

## జిఎం డి లలిత్ కుమార్



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి రామగుండం ఏరియా .1 జియం కార్యలయం పర్సనల్ డిపార్ట్ మెంట్ లో డిప్యూటి సూపరిండెంట్ గా వివిధ గనులు, డిపార్ట్మెంట్ లలో 37 సంవత్సరముల నుండి విధులు నిర్వహించి శనివారం పదవి విరమణ పొందుతున్న తిప్పర్తి నాగేశ్వర చారిని రామగుండం ఏరియా -1 జియం కార్యలయం సమావేశ హాలు లో ఆర్జీ. 1 జియం డి.లలిత్ కుమార్ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేసారు.ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారని, పదవి విరమణ అనేఅనివార్యమని, ప్రతి ఒక్కరూ పదవి విరమణ పొందుతారని, వారి శేష జీవితం సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని వారి చేసిన పనులను కొనియాడారు.అనంతరం జియం ఆఫీస్ వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులు కుటుంబ సభ్యులు వారిని శాలువాలతో సన్మానించార. ఈ కార్యక్రమంలో యస్ ఓ టు జియం చంద్ర శేఖర్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఎఐటియుసి ప్రతినిది పద్మ, సియంవోఎ ప్రతినినిది క్రాంతి కుమార్, సీనియర్ పిఒలు శ్రావణ్ కుమార్, హనుమంత రావు, అధికారులు మెహనరావు, సురేష్, పర్సనల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు దేవచారి, రమేష్, సంతోష్, అనిత, దివ్యరేడ్డి, అన్ని విభాగాల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# వనదేవతలను దర్శించుకున్న తహశీల్దార్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని పెంచికల్ పేట్ గ్రామంలో గల సమ్మక్క?సారలమ్మ దేవతలను కమాన్‌పూర్ తహశీల్దార్ వాసంతి రెవెన్యూ సిబ్బంది తో కలిసి శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ స్రవంతి, జీపీఓ జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ కిరణ్ తో పాటు తదితర రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పల్లె నారాయణ, కొండ వెంకటేష్, కర్రు శ్రీనివాస్, పొలావేన రాజు, ఎద్దు రాజేశం, చిమ్మనవేన మల్లేష్, ఆకనపల్లి సుధాకర్ గౌడ్, ఎంబడి శ్రీకాంత్, సుంకరి రజిత, గొడిశెల శ్రీధర్, కోయపూజరులు తహశీల్దార్ ని సత్కరించారు.

# చింపాంజీ వేషధారణతో కోతుల పరార్

## గుంజపడుగు సర్పంచ్ వినూత్న ఆలోచన



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా గుంజపడుగు గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉండడంతో గ్రామ సర్పంచ్ దండవేన సంధ్య - బానేష్ వినూత్నంగా ఆలోచన చేశారు. ఒక మనిషి చింపాంజీ వేషం వేయించి ఊరంతా తిరుగుతూ కోతులు ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్ళినప్పుడు చింపాంజిని చూసిన కోతులు భయంతో పరుగెత్తడం తో ఇది చూసిన గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దండవేన సంధ్య - బానేష్ తో కార్యదర్శి భానుప్రసాద్, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శలు



**రామగిరి, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సింగిరెడ్డి పల్లె గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ నానువాళ్ల సంపత్ తండ్రి శ్రీనివాస్ ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ శనివారం పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అడిచెర్ల రాజమ్మ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే కనవేన కొమురయ్య చెయ్యి ప్యాక్చర్ కాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# ప్రధాన రహదారిపై గుంతల పూడ్చివేత



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రధాన రహదారిపై ఎస్‌బీఐ బ్యాంకు సమీపంలో, శ్రీపాదరావు విగ్రహం వద్ద ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు కొద్ది రోజులుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై నూతనంగా సర్పంచ్‌గా ఎన్నికైన రంగు సత్యనారాయణ గౌడ్ స్పందించారు. శనివారం గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి గుంతలను పూడ్చివేసి రహదారిని సురక్షితంగా మారుస్తూ తక్షణ చర్యలు చేపట్టారు. ప్రజల దైనందిన ప్రయాణ భద్రతకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్న సర్పంచ్, ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎండి రఫిక్ సోహెల్, 8వ వార్డు సభ్యురాలు మెడగొని సత్తమ్మ, 9వ వార్డు సభ్యుడు పచ్చునూరి రాజ్ కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన చేసిన సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్



**జనం సాక్షి రాయికల్ :**రాయికల్ మండలం అల్లీపూర్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి కృషి వల్ల మంజూరు కాబడిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు అయినా సీమ సుల్తానా భర్త ముజాజ్ ఇల్లు గ్రామ సర్పంచ్, ఇందిరమ్మ కమిటీ చైర్మన్ ఎంబారి గౌతమి వెంకటేష్ శనివారం రోజున శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ వినయ్ కుమార్, గ్రామపంచాయతీ పాలక వర్గ సభ్యులు జాగిరి ప్రశాంత్, మందుల రాధ, ఉరుమడ్ల దీపిక, సంజీవ్, అత్తినేని వనిత, బర్ల చంద్రశేఖర్, ఇందిరమ్మ కమిటి సభ్యులు, మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, మాజీ పాక్స్ చైర్మన్ పునుగోటి వెంకటేశ్వర రావ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎంబారి రమేష్, ఇస్మాయిల్, మండ రవి, పోతు శ్రీను, ఏజాస్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## అన్ని మండలాల ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించిన చందర్ నాయక్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 31 (జనం సాక్షి)**శనివారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నందు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి. చందర్ జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా విడుదలైన నిధులకు సంబంధించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. రాబోయే వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి సమస్య తలెత్తకుండా, అత్యవసర అవసరమున్న ప్రాంతాల్లో తక్షణమే నిధులు కేటాయించి పనులు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుపై సమీక్ష నిర్వహించి, ప్రగతిలో ఉన్న గృహ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు నిర్ణీత కాలంలో ప్రజలకు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

## బీసీలకు సముచిత స్థానం బిఆర్ఎస్ తోనే సాధ్యం

### మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్



**బోధన్, జనవరి 31 ( జనంసాక్షి ) :** బీసీలకు సముచిత స్థానం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యప డుతుందని బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ స్పష్టం చేశారు. చెప్పాలని శనివారం బోధన్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల దేవీదాస్, బింగి గంగాధర్ మాజీ ఎమ్మెల్యే స్వగృహంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో మాత్రమే బీసీలకు సముచిత స్థానం, సామాజిక న్యాయం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే షకీల్ అమెర్ ఈసందర్భంగా స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికలలో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని ఇందుకు బోధన్ మున్సిపల్ ప్రజలు కేసీఆర్ నాయకత్వంలో ముందుండి నడిపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లోకం శ్రీనివాస్, పూర్మ సతీశ్, బొడ్డు నారాయణ, పట్నం రవి, శ్రీకాంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వన దేవతల పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం సాధించాం

**కేసీఆర్ పాలనలో సుభిక్షంగా తెలంగాణ రాష్ట్రం**

**బీఆర్ఎస్ అభ్యర్థులకు సమ్మక్క-సారలమ్మ ఆశీర్వాదం ఇవ్వాలి**

**మేయర్ పీఠంపై గులాబీ జెండా ఎగురాలి**

**రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని, జనంసాక్షి :**వన దేవతల పోరాట స్ఫూర్తితోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం సాధించారని.. పదేళ్ల కేసీఆర్ పాలనలో సుభిక్షంగా తెలంగాణ రాష్ట్రం ముందుకు సాగిందని ప్రతి ఇంటికి సంక్షేమ పథకం ప్రతి ముఖంలో అనందం నింపినా ఘనత కేసీఆర్ దని యావత్తూ తెలంగాణ ప్రజలంతా కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. శనివారం గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతరలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అమ్మవార్లను దర్శించుకున్నారు. జాతర కమిటి స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తోలి సిఎం కేసీఆర్ పాలనలో ప్రజలంతా సుభిక్షంగా వర్దిలారన్నారు. రెండేళ్ల రెవంత్ రెడ్డి పాలనలో ప్రజలకు కష్టాలు తప్ప చేసింది ఎమి లేదని అబద్దాల హామిలిచ్చి ప్రజలను మె?సం చేసిన ఘనత రెవంత్ దక్కుతుందన్నారు. రామగుండం నియోజకవర్గం లో రాక్షస పాలన సాగుతోందని అభివృద్ధి సాకుతో విధ్వంసం సృష్టించారని చిరు వ్యాపారులు దుకాణాలు కుల్చి వారి జీవితాలను రోడ్డుపై పడేశారన్నారు. రెండు సంవత్సరాల కాలంగా అభివృద్ధి సాకుతో కుల్చవేతలు కమిషన్ల కోసం పాలకులు పనిచేస్తున్నరని ఇక్కడ జరిగిన అభివృద్ధి శున్యం అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రజల కష్టాలు ఇబ్బందులు తొలగాంటే ఇక్కడ బీ.ఆర్.ఎస్ పార్టీ మేయర్ పీఠం గెలువాల్సిన అవసరం ఉందన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీ ఈ ప్రాంతానికి శ్రీరామ రక్ష అని కార్పోరేషన్ ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను ప్రజలు గెలిపించి దుర్మారపు పాలనకు చరమగీతం పాడాలన్నారు. రామగుండం నియోజకవర్గం లోని సకల జనులందరికి సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల ఆశీస్సులుండాలనీ ప్రజలందరు సుఖ సంతోషాలతో వర్ధిలాలన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు మూల విజయ రెడ్డి పి.టి. స్వామి, నడిపల్లి మురళీధర్ రావు , కల్వచర్ల కృష్ణ వేణీ, జనగామ కవిత సరోజిని, బాదె అంజలి నారాయణదాసు మారుతి, అచ్చేవేణు, బోడ్డుపల్లి శ్రీనివాస్ , కరవెద శ్రీనివాస్ రెడ్డి, తోకల రమేష్, ఆర్నపల్లి శ్రీనివాస్, కోలుగూరి సాయి కుమార్ (చింటూ), ఇరుగురాళ్ల శ్రావన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే నోటీసుల నాటకం

### రేవంత్ రెడ్డి డైరెక్షన్ లోనే డ్రామా

### కంచర్ల రవి గౌడ్ అగ్రహం



**సిరిసిల్ల టౌన్ జనవరి 31 (జనం సాక్షి)**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడం అత్యంత నీచమైన, ప్రతీకార రాజకీయ చర్య అని కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు. శనివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రాన్ని సాధించి కోట్లాది మంది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన కేసీఆర్ కు నోటీసులు పంపడం కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కుళ్ళుబోతుతనానికి నిదర్శనమని విమర్శించారు.
కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యక్ష డైరెక్షన్‌లోనే ఈ డ్రామా నడుస్తోందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక, పాలనలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ నోటీసుల నాటకాన్ని తెరపైకి తీసుకొచ్చిందన్నారు. ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఎన్ని వేధింపులకు పాల్పడ్డా కేసీఆర్ ను, బీఆర్ఎస్‌ను ఏమీ చేయలేరని హెచ్చరించారు. ఒక రాష్ట్రాన్ని సాధించిన నాయకుడిని ఈ విధంగా వేధించడం, అవమానించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయంగా, నైతికంగా వినాశనానికి దారి తీస్తుందని స్పష్టం చేశారు.
తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, సరైన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెబుతారని కంచర్ల రవి గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్, కార్తికేయ, విష్ణు, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు

## రైతుల అభ్యున్నతి కోసం బస్వంత్ రావు సేవలు చిరస్మరణీయం

- **ప్రజల ఆధరాభిమానాలు పొందడం అదృష్టం**
- **డీసీసీబీ బ్యాంకు సీఈవో నాగభూషణం**



బోధన్, జనవరి 31 ( జనంసాక్షి ) : సహకార సంఘం కార్యదర్శిగా నలభై రెండు సంవత్సరాల పాటు సుదీర్ఘంగా ప్రయాణం చేసి తన సర్వీసులో రైతుల అభ్యున్నతి కోసం పాటుపడిన ఏకైక వ్యక్తిగా బస్వంత్ రావు పటేల్ చరిత్రలో నిలిచిపోతారని డిసిసిబి బ్యాంకు సీఈవో నాగభూషణం స్పష్టం చేశారు. శనివారం సాలూరు మండల కేంద్రంలో సాలూర సహకార సంఘం కార్యదర్శి బస్వంత్ రావు పటేల్ పదవీ విరమణ సభను టిటిడి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. సహకార సంఘం చరిత్రలో సహకార సంఘం కార్యదర్శి పదవీ విరమణ సభ ఇంత భారీ ఎత్తున జరగడం ఇదే మొదటిసారి అని ఖచ్చితంగా చెప్పవచ్చు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇస్తా బావ వేషంలో సమావేశంలో డిసిసిబి బ్యాంకు సీఈవో నాగభూషణం మాట్లాడుతూ, సహకార సంఘం రైతులతో మమేకమై నడిచే శాఖగా గుర్తించిన విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే అన్నారు. అయితే రైతుల కోసం వారి సాధక బాధల పరిష్కారం కోసం అధికారులు కృషి చేసినప్పుడే వారికి మంచి గుర్తింపు లభిస్తుందని ఆ విషయంలో సాలూర సహకార సంఘం కార్యదర్శి బస్వంత్ రావు పటేల్ మొదటి స్థానంలో నిలిచారన్నారు. పాలకవర్గంతో పాటు రైతుల సమిష్టి కృషి తోనే అధికారులు విజయం సాధిస్తారని అయితే ఇక్కడ సహకార సంఘం కార్యదర్శి బస్వంత్ రావు చేసిన విశేష కృషితోనే సంఘం అభివృద్ధి బాటలో పయనిస్తుందని ఆయన స్పష్టం చేశారు. పదవీ విరమణ అనంతరం బస్వంత్ రావు తన శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో జీవించాలని సిఈఓ నాగభూషణం ఆకాంక్షించారు. ఈ మేరకు బోధన్ ఉమ్మడి మండలాలకు చెందిన సహకార సంఘం అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, అభిమానులు గ్రామస్తులు చిన్న పెద్ద అనే తేడా లేకుండా బస్వంత్ రావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, సాలూర సర్పంచ్ సొక్కం లావణ్య రవి, ఉప సర్పంచు బుయ్యాన్ సురేష్ పటేల్, మాజీ సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్ధన్, గ్రామ పెద్దలు అల్లే రమేష్, ఇల్తేపు శంకర్, గంగారం, గడ్డం గంగులు, డిస్కో సాయిలు, సాలూర మండల తహసీల్దార్ శశి భూషణ్, ఎంపీడీవో శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారులు రాజీ మంజుష, సహకార సంఘం ఇన్చార్జి సంజీవ్, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**హుజూరాబాద్, జనవరి 31 (జనంసాక్షి) :** కరీంనగర్ పోలీస్ కమిషనర్‌పై తాను మత మార్పిడి ఆరోపణలు చేసినట్లు వస్తున్న వార్తలను హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్?రెడ్డి ఖండించారు. తెలంగాణ ఐపీఎస్ అధికారులు అసోసియేషన్ తనపై చేసిన ఆరోపణల్లో ఏ మాత్రం వాస్తవం లేదని కౌశిక్‌రెడ్డి వీడియో విడుదల చేసి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఐపీఎస్ అసోసియేషన్‌కు బహిరంగ సవాల్ విసిరారు. కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మత మార్పిడిలు చేస్తున్నారని తాను అన్నట్లు నిరూపించాలని డిమాండ్ చేశారు. "నేను అనని మాటలను అన్నట్లుగా చిత్రీకరిస్తున్నారని, ఒకవేళ నేను ఆ వ్యాఖ్యలు చేసినట్లు నిరూపిస్తే మరుక్షణమే నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటా" అని కౌశిక్‌రెడ్డి అన్నారు. తనపై అసత్య ఆరోపణలు చేసిన ఐపీఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు తక్షణమే క్షమాపణ చెప్పాలని కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారంతో తన ప్రతిష్టకు భంగం కలిగించారని మండిపడ్డారు. ఒకవేళ అసోసియేషన్ క్షమాపణ చెప్పని పక్షంలో వారిపై అసెంబ్లీలో ప్రివిలేజ్ మోషన్ (సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం) ప్రవేశపెడతానని హెచ్చరించారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన అధికారులే రాజకీయ ప్రేరేపిత ఆరోపణలు చేయడం సరికాదని, వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం ఐపీఎస్ అసోసియేషన్ కు తగదని ఆయన హితవు పలికారు.

# ఇండ్లపై నుండి ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు



**జనవరి 31 (జనంసాక్షి) :** చిగురుమామిడి:ఇండ్లపై నుంచి వెళ్లే విద్యుత్ తీగలు ప్రజలకు నిత్యం ప్రాణ సంకటంగా మారాయి..ప్రజలు నివసిస్తున్న ఇండ్లపై నుండి విద్యుత్ తీగలు,ఇండ్లు నిర్మించుకునే స్థలాల్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లు,విద్యుత్ పోల్లు నిర్లక్ష్యంగా వేయడంతో క్షణం క్షణం భయం భయంగా నివసిస్తున్నారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలోని బస్టాండ్ చౌరస్తాలో పిల్లి కొమురయ్య ఇంటిపై 11కెవి విద్యుత్ వైర్లతోపాటు ఇతరుల వాణిజ్య అవసరాల కోసం డిటిఆర్ ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ వైర్లను వేశారు.కొమురయ్య ఇంటి పక్కనే పిల్లి రమేష్ అనే రైతు నూతనంగా నిర్మించుకుంటున్న ఇల్లు నిర్మాణం సైతం విద్యుత్ వైర్ల కారణంగా నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.తమ ఇళ్లపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను,డిటిఆర్ ట్రాన్స్ఫార్మర్ ను వెంటనే తొలగించి తమను ప్రాణాలతో కాపాడాలని బాధితులు కొమురయ్య,రమేష్ లు అధికారులను వేడుకుంటున్నారు.గతంలో నవాబుపేట గ్రామంలో అధికారుల నిర్లక్ష్యం మూలంగా చాలా ప్రమాదాలు జరిగాయని,ప్రాణాలు పోతే తప్ప విద్యుత్ శాఖ అధికారులు స్పందించే విధంగా లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రానైట్ క్వారీ కోసం అడుగడుగున విద్యుత్ పోల్స్ ను వేస్తుంటే అడ్డుకున్న తమకు కల్లిబొల్లి మాటలు చెప్పి విద్యుత్ పోల్లను వేసినట్లు చెప్పారు.విద్యుత్ పోల్స్ ను అక్కడినుండి వేరే చోటికి మార్చాలంటే 2లక్షల 15వేల రూపాయల డిడి తీయాలని అధికారులు చెప్పినట్లు వెల్లడించారు.తాము ఉండే స్థలాలు అమ్ముకున్న అంత డబ్బు రాదని,ఇతరుల వాణిజ్య అవసరాలకు తమ నివాసస్థలాల్లో డీటీఆర్ ను వేసి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల భారీగా కురిసిన వర్షాలకు ఇల్లు ఊరుస్తుంది ఇంటిపై పారుదలు వేయాలంటే భయంగా ఉంది ఎర్తు రావడం జరుగుతుంది. అయినా ఎవరు పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి తమ ఇండ్లపై నుండి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను,డి టి ఆర్ ట్రాన్స్ఫార్మర్ ను వెంటనే తొలగించాలని వారు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సమస్యలు చెప్పుకుందాం అంటే గ్రామంలో హెల్పర్,లైన్ మెన్,లైన్ ఇన్స్పెక్టర్ ఎవరు అందుబాటులో ఉండటం లేదని,ప్రైవేటు వ్యక్తుల చేత గ్రామంలో డ్యూటీలు చేయిస్తూ నిర్లక్ష్యంగా విధులు నిర్వర్తిస్తున్నారని వారు ఆరోపించారు.

# నాపై ఆరోపణలు అవాస్తవం



**ఆర్మూర్, జనవరి 31(జనంసాక్షి):** తనపై బంగారు వ్యాపారి కోమన్ పల్లి శ్రీనివాస్ చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని కత్రాజీ విష్ణు తెలిపారు.ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో కత్రాజీ విష్ణు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కోమనపల్లి శ్రీనివాస్ కు తాను ఎటువంటి డబ్బులు ఇచ్చేది లేదని,ఇద్దరం కలిసి వ్యాపారం నిర్వహించామని, తండ్రి ఆరోగ్య పరిస్థితిలో బాగా లేనందున హాస్పిటల్ తిరగవలసి వస్తుందని,అనవసరంగా తనపై అనవసర ఆరోపణలు చేస్తున్నాడన్నారు.ఇది వరకే పోలీస్ స్టేషన్లో సైతం ఫిర్యాదు చేశారని అన్నారు.పోలీసులకు,సీపీకి తమపై వచ్చిన ఫిర్యాదుకు జవాబిచ్చామని,బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు చెల్లించాలని శ్రీనివాస్ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని చెప్పాడు. పలుమార్లు దాడులు సైతం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు.బొంబాయి కి చెందిన బంగారు వ్యాపారితో వ్యాపారం చేసి నష్టపోయి తమపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఆర్మూర్ లో కోమన్ పల్లి శ్రీనివాస్ నకిలీ బంగారు వ్యాపారం చేస్తాడని ఆరోపించారు.

# ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలు

## విప్లవకవి గద్దర్ ను ఆదర్శంగా తీసుకోవాలి: రవీందర్



**పెద్ద కొడప్గల్ జనవరి 31 (జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ ప్రజా గాయకుడు గద్దర్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ పెద్ద కొడప్గల్ మండల అధ్యక్షుడు సర్వగల్ల రవీందర్ తెలిపారు. శనివారం పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు, విప్లవ కవి గద్దర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు నివాళి అర్పించారు. సామాజిక చైతన్యం, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన మహానుభావుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు సాయిలు, అంబయ్య, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు ఎగ్ బిర్యానీ అందించిన ఉపసర్పంచ్ పల్లె ఆనంద్

**ముస్తాబాద్ జనవరి 31( జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లె ఉప సర్పంచ్ ఉపసర్పంచ్ ల ఫోరమ్ ఉపాధ్యక్షులు పల్లె ఆనంద్ జన్మదినం సందర్బంగా మొర్రాయిపల్లే ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు అందించారు. పోషకాహారం ఎగ్ బిర్యానీ వండించి విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పల్లె అఖిల్, అరవింద్, రాజేష్, శ్రీనాథ్, ప్రభాస్,మారుతి పాల్గొన్నారు

# కోతుల బెడదనుండికాపాడుకొనుటకు నివారణోపాయం బోను



**జనం సాక్షి రాయికల్ :** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని ట్రాక్టర్ యూనియన్ (తమ గ్రామానికి)ఇటిక్యాల గ్రామం పంచాయతీకి శనివారం రోజున ఇనుపబోనులను అందజేశారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ....మా గ్రామంలో కోతుల బెడద నుండి తప్పించుకోవడానికి, నివారణోపాయము ఇనుప బోనులను తయారు చేయించి గ్రామపంచాయతీకి అందివ్వడం జరిగిందని, ఆబోనులను గ్రామచివరలో గాని లేదా కోతులు ఏ వీధిలో ఎక్కువ సంచరిస్తున్నాయో గుర్తించి ఆ ప్రాంతంలో బోనులో ఉంచి వాటిలో ఏదైనా కోతులు తినుటకు పండ్లు మిగతా ఆహార పదార్థాలు పెట్టినట్లయితే తినడానికి వచ్చి ఆ బోనులో పడిపోతాయని వాటిని తీసుకెళ్లి అటవి ప్రాంతంలో వదిలిపెట్టుటకు సులువైన మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిెండ్డి, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు జగడం శ్రీకాంత్, ఉపాధ్యక్షులు నల్లగంగారెడ్డి, నాయకులు కాటేపల్లి గంగారెడ్డి, ట్రాక్టర్ యూనియన్ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

# ముస్తాపనగర్‌లో గ్రామసభ



**గంభీరావుపేట జనవరి 30 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామపంచాయతీలో గ్రామసభ సర్పంచ్ బండ సుకన్య అధ్యక్షతన శనివారం రోజు నిర్వహించారు గ్రామ సభలో గ్రామ అభివృద్ధి పనుల ఉపాధి హామీ పనుల మంచినీళ్లు వీధి దీపాలు కరెంటు స్తంభాలు గురించి చర్చించి గ్రామంలో ఉన్న పలు సమస్యల గురించి తీర్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సివంది దేవేందర్ వార్డు సభ్యులు వీరబోయిన రమేష్ దోమకొండ కృష్ణ కాంత్ భారతి సరస్వతి మారబోయిన లావణ్య మాజీ వార్డ్ నెంబర్ల ఫోరం అధ్యక్షులు బండ రమేష్ మాజీ ఉపసర్పంచ్ శివరాత్రి నర్సింలు కొక్కు వెంకటి పంచాయతీ కార్యదర్శ జ్యోతి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాదరావు బండ రవికుమార్ దేవయ్య బిజెపి నాయకులు బండ దేవయ్య కుక్కు దేవేందర్ బిఆర్ఎస్ నాయకులు కొడుకుల తిరుపతి సరిపల్లి రాజు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఇండియన్ ఐకాన్ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

## మల్లేశం ను సన్మానించిన సర్పంచ్ రాజబోయిన అర్చన, పాలకవర్గం



**గంభీరావుపేట జనవరి 30 (జనం సాక్షి):** గంభీరావుపేట మండలం నర్మాలకు చెందిన బొంగు మల్లేశం యాదవ్ కు ఇండియన్ ఐకాన్ అవార్డు పొందడం గ్రామానికి గర్వకారణమని గ్రామ సర్పంచ్ రాజబోయిన అర్చన అన్నారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో అవార్డు గ్రహీత మల్లేశం యాదవ్ ను పాలకవర్గంతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అర్చన మాట్లాడుతూ.. నర్మాలకు చెందినయువ రైతు మల్లేశం ఆర్ఎంపి గా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ,గత కొంతకాలంగా సేంద్రియ పద్ధతిలో పలు రకాల కూరగాయల సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడని,ఇంతకు ముందు హైదరాబాద్ లో మహానంది అవార్డుతో పాటు, ఇటీవల వరంగల్ వేదికగా ఇండియన్ ఐకాన్ అవార్డు పొందడం అభినందనీయమని,భవిష్యత్తులో ఇంకా ఎన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొర్రె సుదర్శన్, వార్డ్ సభ్యులు కర్రోళ్ల జ్యోతి గుండెల్లి చంద్రయ్య భత్తిని రాజశేఖర్ ఓరగంటి ఎల్లయ్య పొడాల బాలలక్ష్మి గెరిగంటి మానస గుండెల శిరీష గుండెల్లి కళ్యాణ్ కుమార్ నిమ్మల రమేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రమేష్, రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు పురం రాజేశ్వరరావు నాయకులు రాజబోయిన ఆంజనే యులు బాలనర్సు మహేందర్ కారోబార్ భాస్కర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో ముగిసిన టైప్ రైటింగ్ పరీక్షలు

**ఎల్లారెడ్డిపేట, జనవరి 31, (జనంసాక్షి) :**
రాష్ట్ర ప్రభుత్వం టెక్నికల్ బోర్డు ద్వారా ఆరు నెలలకు ఒకసారి నిర్వహించే టైప్ రైటింగ్ పరీక్షలు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రభాకరచారి పర్యవేక్షణలో శనివారం ప్రశాంతంగా ముగిశాయి. పరీక్షలకు పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రభాకరచారి అన్ని వసతులు కల్పించారు. ఈ సందర్భంగా టైప్ రైటింగ్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ మజీద్, రఫిలు మాట్లాడుతూ టైప్ రైటింగ్ పాస్ కావడం వలన ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయన్నారు. ఈ మధ్యన నిర్వహించిన గ్రూప్ 3 లో టైపిస్ట్ పోస్టులు భర్తీ చేయడం జరిగిందని, అదేవిధంగా హైకోర్టు, జిల్లా కోర్టులలో ప్రతి సంవత్సరం టైపిస్ట్, కాపిస్ట్ పోస్టుల ద్వారా హయ్యర్ గ్రేడ్ టైప్ పాసైన వారికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. ప్రస్తుతం ఫిబ్రవరి 18 వరకు రాష్ట్రంలోని అన్ని కోర్టులలో ఉద్యోగాలు పడ్డందున టైప్ పాస్ అయిన వారు టైపిస్ట్, కాపిస్ట్ ఉద్యోగాల భర్తీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అదేవిధంగా ఆర్ఆర్బి, బ్యాంకింగ్ రంగాలలో కూడా టైపిస్ట్ ఉద్యోగాలు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. చాలామంది కంప్యూటర్ యుగంలో టైప్ ఎందుకు అని యువతను పక్కదారి పట్టిస్తున్నారని టైప్ నేర్చుకోవడం వలన ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలే కాకుండా టైప్ పాసైన వారు 15 నిమిషాలలో చేసే పనిని కేవలం కంప్యూటర్ మాత్రమే నేర్చుకున్న వారు 45 నిమిషాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్‌కు సంబంధించిన జివో, మెమోరాండం, బిజినేస్, ప్రొఫేషనల్ లెటర్, అప్లికేషన్, స్టేట్మెంట్, ఇన్వాయిస్, డెబిట్ నోట్, క్రెడిట్ నోట్, అకౌంట్ సేల్స్, బ్యాలన్స్ షీట్, జడ్జిమెంట్, ఆఫీషియల్ లెటర్లు ఆర్డర్ ప్రకారం తక్కువ సమయంలో చేసి ప్రభుత్వ కార్యాలయాలలో ప్రభుత్వ అధికారుల ఎంతో సమయాన్ని ఆదా చేయడం జరుగుతుందన్నారు. మళ్లీ జూన్ నెలలో జరిగే టైప్ రైటింగ్ పరీక్షలకు యువత, నిరుద్యోగులు టైప్ రైటింగ్ ఇన్స్టిట్యూట్‌లో టైపు నేర్చుకోవాలని అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్స్ మజీద్, రఫిలు తెలిపారు.

## సీఎం క్రీడా పోటీలలో రాణించిన విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు

**ఎల్లారెడ్డిపేట, జనవరి 31, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సీఎం కప్ పోటీలలో విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు రాణించారు. బాలుర విభాగంలో జరిగిన పోటీలలో వాలీబాల్‌లో మొదటి స్థానం కైవసం చేసుకున్నారు. కబడ్డీలో రెండవ స్థానం దక్కించుకున్నారు. అదేవిధంగా బాలికల విభాగంలో కబడ్డీలో రెండవ స్థానం సాధించారు. గెలిచిన జుట్టులకు మండలాభివృద్ధి అధికారి సత్తయ్య, మండల విద్యాధికారి కృష్ణహరిలు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో, ఎంఈఓలు మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో ముందుండాలని సూచించారు. విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థుల క్రీడాకారులు గెలుపొందినందుకు వారిని అభినందించారు. అదేవిధంగా తమ పాఠశాలకు క్రీడల్లో మంచి పేరు తీసుకొచ్చిన జుట్టు క్రీడాకారులను కరస్పాండెంట్ మహమ్మద్ లతీఫ్, డైరెక్టర్లు నయిమా, అశ్రాఫ్, ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్, సంతోష్ కుమార్, పీఈటీలు భరత్, దివ్య, రాకేష్, ఉపాధ్యాయులు తమ పాఠశాల క్రీడాకారులను అభినందించారు.





## ఆంజనేయ స్వామి ఆలయంలో శనీశ్వరుడికి ప్రత్యేక పూజలు

### భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీశ్రీశ్రీ గురూజీ ఉమేష్ స్వామిజీ..

**చిగురుమామిడి:జనవరి 31(జనంసాక్షి)**
కోరిన కోరికలు తీరుస్తూ కొంగుబంగారంగా నిలుస్తూ దినదిన అభివృద్ధి చెందుతున్న కరీంనగర్ జిల్లా చిగురుమామిడి శ్రీ స్వయంభు పాంబండ పంచముఖ శ్రీఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రంలో మండలంలోని లంబాడిపల్లె గ్రామానికి చెందిన ఐరెడ్డి ధర్మేందర్ రెడ్డి అనే భక్తుడు గత సంవత్సరం అందజేసిన శ్రీశనీశ్వరుడి విగ్రహం ప్రతిష్టించబడిన శ్రీ శనీశ్వరులకు మొదటి శని త్రయోదశి సందర్భంగా శనివారం అంగరంగ వైభవోపేతంగా విగ్రహాన్ని శ్రీశ్రీశ్రీ గురూజీ ఉమేష్ స్వామి వారి చేతులు మీదుగా భక్తుల సమక్షంలో వైభవంగా ప్రతిష్టించారు.ఈ కార్యక్రమంలో భక్తులు ఐరెడ్డి ధర్మేందర్ రెడ్డి,మోహన్ రెడ్డి దంపతులు,రాజు,ఆలయ అర్చకులు మధు స్వామి,సంతోష్,వెంకటేష్ లతో పాటు పెద్ద సంఖ్యలో,పలు చోట్ల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు.

## నాగమ నాయకుడు నాటకంలో రేకొండ కళాకారుడి అద్భుత ప్రతిభ..

### డబ్బింగ్ కళాకారుడుతోపాటు నాటక రంగంలోనూ రాణిస్తున్న మాడ సునీల్ రెడ్డి..

### తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి అభినందనలు..

**చిగురుమామిడి జనవరి 31(జనంసాక్షి):**
డబ్బింగ్ కళాకారుడిగా అందరి మన్ననలను పొందుతున్న కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన మాడ సునీల్ రెడ్డి మరోవైపు నాటక రంగంలోనూ తనదైన ప్రతిభను చూపుతూ అందరితో శభాష్ అనిపించుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ లిమిటెడ్ హైద్రాబాద్ వారి సహకారంతో ఎల్ఎస్ క్రియేషన్స్,టిటిడిడిఏయు ప్రెసిడెంట్ బి చంద్రశేఖరవర్మ సారధ్యంలో 31న శనివారం వి విఎస్ ప్రసాద్ దర్శకత్వంలో 'వీరమాచనేని కాంచనబాబు' జయంతి సందర్భంగా "నాగమ నాయకుడు" చారిత్రాత్మక నాటకం,మల్లాది భాస్కరరావు దర్శకత్వంలో "అమెరికా అల్లుడు" హాస్య నాటిక ప్రదర్శనలతో పాటు ఐరా డ్యాన్స్ బృందం, సుమధుర ఆర్ట్స్ అకాడమీ వారిచే వెస్ట్రన్,కూచిపూడి ప్రదర్శనలు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి.తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ సైతం మాడ సునీల్ రెడ్డి అద్భుత కళ నైపుణ్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చలనచిత్ర ప్రముఖులు,సినీనటులు శివాజీ రాజా,ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు,తెలుగు టెలివిజన్ నిర్మాతల మండలి అధ్యక్షులు ప్రసాదరావు,ప్రముఖ దర్శకుడు, రచయిత, నటులు సంజీవి,తెలుగు మూవీ డబ్బింగ్ యూనియన్ అధ్యక్షులు గోగినేని శివరామ ప్రసాద్,సుమధుర ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ ప్రెసిడెంట్,సంస్కార భారతి గ్రేటర్ హైదరాబాద్ జోన్ ప్రెసిడెంట్ శ్రీ శ్రీనివాస్ భోగి రెడ్డి, టిడిడ ఏయు ఫౌండర్ ప్రెసిడెంట్,ఆర్పిఎం రాజు,ఉపాధ్యక్షురాలు,సినీ నటి డా:వై.పి.కళ్యాణ మాధవి తదితరులు పాల్గొన్నారు.





తుర్కల మద్దికుంట (పెద్దగుట్ట)సమ్మక్క సారలమ్మ జాతరకు కు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు

**పెద్దపల్లి,జనవరి 31(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట పెద్దగుట్ట సమ్మక్క సారలమ్మ జాతరకు కు హాజరై గద్దెలపై కొలువుదీరిన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇచ్చిన మాట మేరకు సమ్మక్క సారలమ్మ జాతరకు నూతన తారు రోడ్లు కోటి రూపాయల వరకు వెచ్చించి జాతర ప్రారంభం వరకు పూర్తి చేశామని అన్నారు. ఎమ్మెల్యే కు జాతర కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ గోగు రాజయ్య యాదవ్. జాతర కమిటీ చైర్మన్ ఉప సర్పంచ్ ముత్యాల తిరుపతి, మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా విద్యుత్, వైద్యం, లైట్లు, నీటి సౌకర్యం, ట్రాఫిక్ నియంత్రణ, అన్ని రకాల ఏర్పాట్లు చేశామని ఈ జాతర విజయవంతనికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు కు, పోలీస్ శాఖ అధికారులకు, వైద్య, విద్యుత్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, (ఎన్ సి సి) సేవలందించిన విద్యార్థులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, మాజీ సర్పంచ్ జయప్రద సంజీవరెడ్డి, ఈదునూరి వెంకట్ , మాజీ ఎంపిటిసి ముత్యాల రాము,యాదవ సంఘం అధ్యక్షుడు దాడి కనకయ్య, జిల్లా కాంగ్రెస్ యూత్ నాయకులు ముత్యాల నరేష్, చిట్టెటి సంపత్ రెడ్డి, జాతర కమిటీ వైస్ చైర్మన్ ఈదునూరి మల్లేష్, కత్తర్ల శ్రీనివాస్, క్యాషియర్ కనుకట్ల స్వామి, ముత్యాల జగన్, వేగోలపు రాజేసం, బ్రాహ్మణపెల్లి శంకర్ గోపాల్ రెడ్డి, దాడి రాజయ్య, కొండ లక్ష్మయ్య,దాడి స్వామి, పంబాల గణేష్, వేల్పుల చంద్రయ్య, దాడి నవీన్, బో యిని పోచలు, ముత్యాల పవన్, బండారి అనిల్,ఆచార పంతులు కొండ భూమయ్య యాదవ్, మామిడి లక్ష్మయ్య, వార్డు సభ్యులు కొండ సరిత రమేష్ యాదవ్, వేల్పుల శ్రీనివాస్, బ్రాహ్మణ పెల్లి వేధ మహేశ్వరి-కిష్టయ్య, ఎండి సలావుద్దీన్ (సల్లు బాయ్) ముత్యాల అశోక్, బండారి నిర్మల, పూజారులు భాస్కర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

## మార్చ్ 31, 2026 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలి

### - జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ మండల రవీందర్

**పెద్దపల్లి,జనవరి 31(జనంసాక్షి) :**
మార్చ్ 31, 2026 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఉన్నత చదువుల కై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి మండల రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు (ఏదైనా 4 సంవత్సరాల డిగ్రీ చదివిన/చివరి సంవత్సరం చదువుతున్న) వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని,అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, జర్మనీ జపాన్, సింగపూర్, సౌత్ కొరియా, మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అభ్యర్థి పీజీ చదివేందుకు గ్రాడ్యుయేషన్ లో 60% కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని , టోఫెల్ జి.ఆర్.ఈ. జి మ్యాట్ లలో అర్హత కలిగి ఉండడంతో పాటు పాస్ పోర్ట్ కలిగి ఉండి విదేశీ విద్యాలయంలో ప్రవేశం పొంది ఉండాలని తెలిపారు.ఆసక్తి గల పెద్దపల్లి జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులు హెచ్టిటిపిఎస్://తెలంగాణ ఈపాస్ ఎస్సీ బేబీగా ఇన్ ద్వారా మార్చ్ 31, 2026 లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఉప సంచాలకులు ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి మండల రవీందర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులు భయం వీడాలి ఒత్తిడికి గురి కావొద్దు

### మానసిక వైద్య నిపుణులు ప్రవీణ్ కుమార్

**ఎల్లారెడ్డిపేట, జనవరి 31, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శనివారం ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల నేపథ్యంలో ఒత్తిడి ఆందోళనకు గురి కావద్దని, భయం వీడాలన్నారు. ప్రతిరోజు శారీరకంగా వ్యాయమం చేయడం, ద్యానం చేయడంతో పాటు శుభ్రత పాటించాలని ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలన్నారు. మానసిక సమస్యల కారణాలు, లక్షణాలు, నివారణ మార్గాలపై విస్తృతంగా వివరించారు. అలాగే మానసిక సమస్యలతో బాధపడేవారు ప్రభుత్వ హెల్ప్‌లైన్(14416) నంబర్‌కు కాల్ చేసి ఉచితంగా సలహాలు, సూచనలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గజ్జెల గంగాధర్, కళాశాల ఇంచార్జ్ క్యాతం సత్యనారాయణ, అధ్యాపకులు వాసరవేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్, జాతోతు శ్రీనివాస్, అనుముల రవిచంద్ర, వెల్దండి సౌమ్య, గౌతమి, బోధనేతర సిబ్బంది విమల్ కుమార్, ఎండి తాజోద్దిన్, షాహినా సుల్తానా, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రబాబు జపం చేయందే పూట గడవని బిఆర్ఎస్ నేతలు

## తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి..



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జనవరి 31 (జనంసాక్షి) :** తెలంగాణ ఏర్పడి 11 సంవత్సరాలు దాటిన, రాజకీయ ఇబ్బంది ఎదురైన ప్రతిసారి మా నాయకుడు చంద్రబాబు నాయుడుని బూచిగా చూపించి, జపం చేస్తూ పూట గడుపుకుంటున్న బిఆర్ఎస్ నేతలు ఎంతకాలం సెంటిమెంటుతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తారని తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. సాగునీటి ప్రాజెక్టులు గురుదక్షిణ కింద చంద్రబాబు నాయుడుకు రేవంత్ రెడ్డి అప్పనంగా ధారబోస్తున్నా డని, తెలంగాణ నదీ జలాలను చంద్రబాబు నాయుడు దోచుకెళ్తున్నాడని బిఆర్ఎస్ నేతలు ఆరోపించడం సిగ్గుచేటు అన్నారు. బిఆర్ఎస్ నేతలకు చంద్రబాబు నాయుడుని బూఛీగా చూపించడం కొత్త కాదని, తెలంగాణ సెంటిమెంట్ కనుమరుగైతే బిఆర్ఎస్ నేతలకు పుట్టగతులు ఉండవని రాజకీయ వ్యూహంలో భాగంగా చంద్రబాబు నాయుడుని ముడి సరుకుగా వాడుకోవడం బిఆర్ఎస్ నేతలకు అలవాటైందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అగ్గిపుల్ల దొరకలేదని బ్రతికి బయటపడ్డ హరీష్ రావు కూడా చంద్రబాబు నాయుడుని విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించడమే అవుతుందన్నారు. రెండుసార్లు తెలంగాణ కోసం లేఖలు ఇచ్చిన చంద్రబాబు నాయుడు ఏ విధంగా తెలంగాణకు అన్యాయం చేసిండో హరీష్ రావు సమాధానం చెప్పాలన్నారు. నోటికి వచ్చింది తడవుగా మాట్లాడితే తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు పెండింగ్ ప్రాజెక్టుల గురించి మాట్లాడకుండా, వాటిని పూర్తి చేయకుండా, కమిషన్ల కోసం కొత్త ప్రాజెక్టులను తెరపైకి తెచ్చి ఎకరా పారించకుండా రైతులను మోసం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా? సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నేతలకు లేదని గ్రహించాలి. రాష్ట్రాన్ని దోచుకున్నారు. దాచుకున్నారు. ఎన్నో అరాచకాలు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఇప్పుడు డైవర్షన్ రాజకీయాల కోసం నీతులు చెబుతున్నారని వంచ శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణలో కుటుంబ పాలన సాగించి ప్రజలకు తీరని నష్టం చేసిన బిఆర్ఎస్ నేతలు ప్రజలకు హరికథలు చెప్పడం కాదు, నిజాలు చెప్పాలని, అబద్దాలతో సెంటిమెంట్ రగిలించి తెలంగాణ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తే తెలంగాణలో ఉనికి లేకుండా బి ఆర్ ఎస్ పార్టీ కనుమరుగు కావడం ఖాయ మన్నారు. చంద్రబాబు నాయుడుని విమర్శించి మీ ఉనికిని కోల్పోతున్నారని, మీ విష ప్రచారం తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తుందన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఎదగకుండా ప్రాంతీయ విభేదాలు, కుట్రలు చేస్తే భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీకి శంకరగిరి మాన్యాలు తప్పవు అన్నారు.

# కౌశిక్ రెడ్డి చిల్లర వేషాలు మానుకో..!

వ్యాఖ్యలు చేసి తప్పించుకుంటున్నాడని ఇలాంటివి కౌశిక్ రెడ్డికి కొత్తవి కావని గతంలో గవర్నర్,మహిళల పట్ల,అధికారుల పట్ల,కులం పేరుతో,మతం పేరుతో దూషించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని అన్నారు.కౌశిక్ రెడ్డిపై నమోదైన కేసుల తీరు చూస్తే ఒక్కటైన ప్రజా ఉద్యమం కోసం ప్రజల అవసరాల కోసం కోట్లాడలేదని ఎంతసేపు తన స్వంత లాభం కోసం చూసుకుంటున్నాడని మండిపడ్డారు..

**హుజురాబాద్,జమ్మికుంట మున్సిపల్ పీఠాలు కాంగ్రెస్ వే**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నియోజకవర్గంలో ఉన్న రెండు మున్సిపల్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండాగా ముందుకు వెళ్తున్నామని, పట్టణాల అభివృద్ధి కొరుకు 30కోట్లు (జమ్మికుంట15, హుజురాబాద్15) మంజూరు చేశామని,దాంతో పాటు పదేళ్లుగా జరగని పనులను ఒక్కొక్కటిగా చేస్తూ వస్తున్నామని, ఈ నెల 11 జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి ద్వారా అభివృద్ధికి బాటలు వేయాలని తద్వారా మున్సిపాలిటీలకు మరింత అభివృద్ధికి దోహదం పడుతుందని,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.అలాగే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని పేదలకు అందజేసే సీఎంఆర్ఎఫ్,ఎల్ఓసి లు అందజేశామని అన్నారు.



# సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న డిసిపి

## - ఘన స్వాగతం పలికిన జాతర కమిటీ, ఈవో


**సుల్తానాబాద్,జనవరి 31(జనంసాక్షి) :** మండలంలోని నీరుకుల్ల లో గల వన దేవతలు సమ్మక్క సారలమ్మ లను పెద్దపల్లి డిసిపి రాంరెడ్డి, ఎసిపి గజ్జి కృష్ణ లు దర్శించుకున్నారు. శనివారం జాతర సమీపానికి వచ్చిన వారికి జాతర కమిటీ చైర్మన్ పొన్నం చంద్రయ్య గౌడ్, దేవాలయ ఈవో సాయి శంకర్, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి లు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం డిసిపి, ఏసీ పి లకు తులాభారం నిర్వహించి ఎత్తు బంగారాన్ని అమ్మవార్లకు సమర్పించారు. అత్యంత మహిమాన్వితమైన సమ్మక్క సారలమ్మ ల దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ప్రజలు సుభిక్షంగా విరాజిల్లాలని కొనియాడారు. రెండవ మేడారం గా పిలవబడే నీరుకుల్లా జాతర మూడు రోజులు అత్యంత శోభియమానంగా కొనసాగింది పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తుల తో జాతర కిక్కిరిసిపోయింది. వివిధ స్థాయిలో ఉన్న ప్రజా ప్రతినిధులు అధికారులు పలు పార్టీల శ్రేణులు అమ్మవార్లను దర్శించుకున్నారు. ప్రశాంతంగా ఎలాంటి భావాంచనియ సంఘటనలు లేకుండా జాతర కొనసాగడంతో అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. శనివారం భక్తులు వేలుతూ అమ్మవార్లను మల్లోచ్చే రెండేళ్లకు తిరిగి వస్తాం చల్లంగా చూడు తల్లి అని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రకుమార్ పోలీస్ సిబ్బంది ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు పలువురు పాల్గొన్నారు.

### వైద్య సిబ్బందిని సన్మానించిన సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవ కమిటీ



**సుల్తానాబాద్, జనవరి 31(జనంసాక్షి) :** ఈనెల 28 29 30 తేదీలలో నీరుకుల సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని వైద్య శిబిరం ఏర్పాటు చేసి భక్తులకు వైద్య సేవలు అందించిన, గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, సూపర్వైజర్ రోజా, ఏఎన్ఎం భారతి తోపాటు ఆశా కార్యకర్తలను శనివారం సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ పొన్నం చంద్రయ్య గౌడ్, సర్పంచ్ కాంపల్లి సతీష్, ఆలయ ఈవో ముద్దసాని శంకర్, చొక్కయ్య ఘనంగా శాలువతో సన్మానించారు.

# వన ప్రవేశం చేసిన సమ్మక్క సారలమ్మ లు



**సుల్తానాబాద్,జనవరి 31(జనంసాక్షి) :** మండలంలోని నీరుకుల్ల, వేగురుపల్లి లో శనివారం, అత్యంత మహిమాన్వితమైన శ్రీ సమ్మక్క సారలమ్మ దేవత ల వన ప్రవేశాన్ని చేపట్టారు. జనవరి 28 నుండి 30 తారీఖు వరకు కన్నుల పండుగగా శోభియమానంగా నిర్వహించిన జన జాతర వనదేవతల ను కోయ పూజారులు తిరిగి వనప్రవేశాన్ని నిర్వహించారు. డప్పు చప్పుళ్ల మధ్య అమ్మవార్లను పక్కనే ఉన్న చిలుకలగుట్ట పైకి తీసుకువెళ్లారు. మళ్లీ వచ్చే రెండు సంవత్సరాలకు అమ్మవార్లను జనాల మధ్యలకు తీసుకువచ్చి జాతర నిర్వహించడం ఆనవాయితీ జాతర వైభవంగా మూసిందని సమ్మక్క సారలమ్మ జాతర,ఉత్సవ కమిటీ చైర్మన్ పొన్నం చంద్రయ్య గౌడ్, రంగనాయక స్వామి ఆలయ ఈవో సాయి శంకర్, సర్పంచ్ కాంపల్లిసతీష్, ఉప సర్పంచ్ దాసరిసతీష్, ఉత్సవ కమిటీ సభ్యులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి రెండున సమ్మక్క సారలమ్మ ఉండి లెక్కింపు

## ❍ దేవాలయ ఈవో ముద్దసానిసాయి శంకర్



**సుల్తానాబాద్,జనవరి 31(జనంసాక్షి) :** తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవం శ్రీ సమ్మక్క సారలమ్మ ఉత్సవం అత్యంత వైభవంగా మండలంలోని నీరుకుల్ల, వేగురుపల్లి గ్రామాల మధ్య నిర్వహించిన జాతర హుండీలు ఫిబ్రవరి రెండున లెక్కించనున్నట్లు రంగనాయక స్వామి ఆలయ ఈవో ముద్దసాని సాయిశంకర్ తెలిపారు. మూడు రోజులు అత్యంత వైభవంగా నిర్వహించిన అమ్మవార్ల కు వచ్చిన ధన, కనక, వస్త్ర, తదితర కానుకలతో పాటు వివిధ ఆదాయ వనరులు ఉండిలా లెక్కింపు నిర్వహించనున్నట్లు తెలిపారు. లెక్కింపులో పాల్గొనాలనే ఆసక్తిగల వారెవరైనా లెక్కింపులో పాల్గొనవచ్చునని అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని ఉత్సవ కమిటీ చైర్మన్ పొన్నం చంద్రయ్య గౌడ్, సర్పంచ్ కాంపల్లి సతీష్, ఉపసర్పంచ్ దాసరి సతీష్, వార్డు సభ్యులు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

# వనంలోకి వన దేవతలు

## మూడు రోజులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన భక్తులు..

పెద్దపల్లి,జనవరి 31(జనంసాక్షి) : పెద్దపల్లి మండలం తురకల మద్దికుంట (పెద్దగుట్ట) వద్ద నిర్వహించిన సమ్మక్క సారలమ్మ జాతరకు వివిధ ప్రదేశాల నుండి వచ్చిన భక్తులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి అమ్మవార్లను దర్శించుకున్నారు. కమిటీ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సకల సౌకర్యాలు కల్పించారు. గద్దలపై కొలువుదీరిన వన దేవతలను శనివారం సాయంత్రం పూజారులు భాస్కర్, శ్రీనివాస్ తో కలిసి కమిటీ నిర్వాహకులు వనంలోకి తీసుకుపోయారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోగు రాజయ్య యాదవ్, ఉపసర్పంచ్ కమిటీ చైర్మన్ ముత్యాల తిరుపతి, వైస్ చైర్మన్ కత్తర్ల శ్రీనివాస్, ఈదునూరి మల్లేష్, మాజీ వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య , చిట్టెటి సంపత్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ బి శంకరయ్య, ప్రధాన కార్యదర్శి ముత్యాల జగన్, కోశాధికారి కనుకట్ల స్వామి, కార్యవర్గ సభ్యులు తాళ్ల నరసయ్య, బుర్ర శంకరయ్య, ముత్యాల వెంకటయ్య, ముత్యాల భూమయ్య, తాళ్ల స్వామి, చల్లోజు సత్యనారాయణ, అక్క పెల్లి తిరుపతి, అక్క పెల్లి సారయ్య,దాడి రాజయ్య, వార్డు సభ్యులు కొండ సరిత - రమేష్ యాదవ్, వేల్పుల శ్రీనివాస్, ముత్యాల అశోక్, బండారి నిర్మల వెంకటేష్, చెల్లోజు రాజేశం, బ్రాహ్మణపల్లి లక్ష్మీ నరసయ్య, కొండ సదయ్య, ముక్కెర లక్ష్మయ్య, ఆచారవంతులు కొండ భూమయ్య, మామిడి లక్ష్మయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

